



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

# ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

గురువారం 24 జులై 2025 పేజీలు 07


సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా

## ముందస్తు జాగ్రత్త చర్యలు

**- జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక,సామాజిక ఆరోగ్య కేంద్రాలలో మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా చర్యలు - ప్రతిరోజు 800 నుండి 1 వేయి మంది ప్రజలు ఆసుపత్రి ద్వారా వైద్య సేవలు పొందుతున్నారు - ఆస్పత్రిలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి - జిల్లాలో జ్వరం వార్డును ఏర్పాటు చేసి 150 పడకలను అందుబాటులో - జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పక్క జిల్లా అయిన ఆసిఫాబాద్,పక్క రాష్ట్రంలోని సిర్వంచ నుండి 4 మంది మలేరియా బాధితులు వైద్య సేవలు పొందుతున్నారు - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**

వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆసుపత్రి పర్యవేక్షకులు హరిశ్చంద్రారెడ్డి, ఆర్.ఎం.ఓ.లు భీష్మ, శ్రీధర్‌లతో కలిసి సందర్శించి వార్డులు,ల్యాబ్, ప్రజలకు అందిస్తున్న ఆహారం నాణ్యత, వైద్య సేవలు, రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక,సామాజిక ఆరోగ్య కేంద్రాలలో మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ( మిగితా...2లో )



పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా

## ప్రభుత్వం పని చేస్తుంది

**- మహిళా సంఘాల వ్యాపారాలకు ప్రభుత్వం చేయూత అందిస్తుంది - అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం అండగా ఉంటుంది - రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, భూగర్భ గనుల శాఖ మంత్రి గడ్డం వివేకానంద**

మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :

పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, భూగర్భ గనుల శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం జిల్లాలోని మందమర్రి మండలం అందుగులపేటలో గల సాయిమిత్ర గార్డెన్స్‌లో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి సంబరాలు – 2025 కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్యలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు.ఈ క్రమంలో పేద ప్రజల కొరకు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అధికార యంత్రాంగం సమన్వయంతో అమలు చేస్తూ ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ ఫలాలు అందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 ఇండ్లు మంజూరయ్యాయని, బేస్మెంట్ వరకు నిర్మించుకున్న దాదాపు 1 వేయి మంది లబ్ధిదారుల ఖాతాలలో నగదు జమ చేయడం జరిగిందని తెలిపారు. నిబంధనల ప్రకారం లబ్ధిదారులు 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకోవాలని, తద్వారా బిల్లు మంజూరు ప్రక్రియ త్వరగా జరుగుతుందని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఇసుకను ఉచితంగా అందిస్తుందని, ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ( మిగితా...2లో )

ఆసుపత్రికి వచ్చే వారికి

## మెరుగైన వైద్య సేవలు అందించాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి,జులై 23, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం అడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని



ఆకస్మికంగా తనిఖీ చేసి వార్డులు, రిజిస్టర్లు, మందుల నిల్వ, పరిసరాలను పరిశీలించి రోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు పొందుతున్న వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ అనారోగ్య సమస్యలతో ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు. ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, అవసరమైన మేరకు ఔషధ నిల్వలను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధులలో సమయపాలన పాటించాలని, ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైరహాజరు కాకూడదని తెలిపారు. గర్భిణులను ప్రసవం కొరకు సురక్షిత ప్రాంతాలకు తరలించి వారి ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, ఔషధాల కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఎరువుల కొరత లేకుండా చర్యలు చేపట్టాలి

**- ఎరువుల దుకాణాలు తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**నిర్మల్ జులై 23, సూర్య మేజర్ న్యూస్.**

రైతులకు ఎరువుల కొరత రాకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.బుధవారం నిర్మల్ మినీ ట్యాంక్‌బండ్ సమీపంలోని గాయత్రి ఫర్టిలైజర్‌తో పాటు కొండాపూర్ గ్రామంలోని శ్రీ సాయి ఎరువుల దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా దుకాణాలలో ఉన్న విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల ప్యాకింగ్ లేబుళ్లు, తయారీదారుల వివరాలు, గడువు తేదీలు, రిజిస్టర్లు, రసీదుల పుస్తకాలను పరిశీలించారు. అన్ని రికార్డులు సరిగ్గా నిర్వహించాలని యజమానులకు సూచించారు. రైతులకు అవసరమైన పరిమాణంలో మాత్రమే ఎరువులు విక్రయించాలన్నారు. ఎరువుల కొనుగోలుకు వచ్చిన రైతులతో మాట్లాడిన కలెక్టర్, వారి సాగు చేసిన పంటలు, భూమి విస్తీర్ణం వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులు నకిలీ విత్తనాలు, మందులు కొనకూడదని, ఎరువుల కృత్రిమ కొరత సృష్టించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎరువులు, క్రిమిసంహారక మందులు భూసారానికి అనుగుణంగా వాడాలని,






అధికంగా వాడితే దిగుబడిపై ప్రభావం ఉంటుందని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో జిల్లా వ్యవసాయ శాఖాధికారి అంజి ప్రసాద్, తహసీల్దార్లు రాజు, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ప్రయాణాన్ని మహిళలు

**సద్వినియోగం చేసుకోవాలి: రాజర్షి షా**

**అదిలాబాద్, జులై 23 మేజర్ సూర్య న్యూస్:**

రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అమలు చేస్తున్న ఆర్టీసీ ఉచిత ప్రయాణాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. రాష్ట్రంలో ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సదుపాయాన్ని 200 కోట్ల మంది మహిళలు వినియోగించుకున్న సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలో సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధి కొరకు ఎన్నో పథకాలు అమలు చేస్తుందని అన్నారు. మహిళలను కోటీశ్వరులు చేయాలనే దృఢ సంకల్పంతో వారి యొక్క అభ్యున్నతికి కృషి చేస్తుందని అన్నారు. రాష్ట్ర



ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొట్టమొదటగా మహాలక్ష్మి కార్యక్రమానికి శ్రీకారం చుట్టి మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ వసతిని కల్పించిందని అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రంలో 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఉచిత ప్రయాణం చేసుకున్నందున చార్జీల రూపంలో 6680 కోట్ల రూపాయలు మహిళలకు ఆదా అయ్యాయని అన్నారు.ఈ మొత్తాన్ని ఆర్టీసీ సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. కేవలం ఆదిలాబాద్ జిల్లాలో 1.75 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం సద్వినియోగం చేసుకున్నారని అన్నారు. ఆర్టీసి బస్సులలో ప్రయాణించే మహిళల సంఖ్య గణనీయంగా రోజు రోజుకి పెరుగుతుందని అన్నారు. ఆర్టీసీ సంస్థ ద్వారా పాఠశాల విద్యార్థినులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థినిలకు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సలోని, ఆర్టీసి రీజినల్ మేనేజర్ సోమరాజు భవాని ప్రసాద్, డిపో మేనేజర్ ప్రతిమ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు

**- జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక,సామాజిక ఆరోగ్య కేంద్రాలలో మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా చర్యలు - ప్రతిరోజు 800 నుండి 1 వేయి మంది ప్రజలు ఆసుపత్రి ద్వారా వైద్య సేవలు పొందుతున్నారు - ఆస్పత్రిలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి - జిల్లాలో జ్వరం వార్డును ఏర్పాటు చేసి 150 పడకలను అందుబాటులో - జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పక్క జిల్లా అయిన ఆసిఫాబాద్,పక్క రాష్ట్రంలోని సిర్పంచ నుండి 4 మంది మలేరియా బాధితులు వైద్య సేవలు పొందుతున్నారు - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మొదటి పేజీ తరువాయి..**

ఆసుపత్రిలో అవసరం అయినా వైద్య పరికరాల కొరకు అందించిన ప్రతిపాదనలను పరిశీలించడం జరుగుతుందని, ప్రతిరోజు 800 నుండి 1 వేయి మంది ప్రజలు ఆసుపత్రి ద్వారా వైద్య సేవలు పొందుతున్నారని తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న ప్రభుత్వ ఆసుపత్రిలో అప్పటి అవసరాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని, అధునాతన సాంకేతిక పరికరాలు, వార్డులు ఇతర అన్ని సౌకర్యాలతో కూడిన ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణం కొనసాగుతుందని తెలిపారు. రోగులకు అందిస్తున్న ఆహార నాణ్యత పరిశీలించడం జరిగిందని, ఆస్పత్రిలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు.జిల్లాలో జ్వరం వార్డును ఏర్పాటు చేసి 150 పడకలను అందుబాటులో ఉంచడం జరిగిందని, బెల్లంపల్లి, చెన్నూర్ లలో గల 100 పడకల సామాజిక ఆసుపత్రులు, లక్షెట్టిపేట మండల కేంద్రంలో గల 30 పడకల సామాజిక ఆసుపత్రిలో జ్వర బాధితుల కొరకు ప్రత్యేక వార్డులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పక్క జిల్లా అయిన ఆసిఫాబాద్,పక్క రాష్ట్రంలోని సిర్పంచ నుండి 4 మంది మలేరియా బాధితులు వైద్య సేవలు పొందుతున్నారని,జిల్లాలో మలేరియా కేసులు లేవని తెలిపారు.బయట నుండి వచ్చిన వారి ద్వారా మలేరియా వ్యాప్తి చెందకుండా నియంత్రణ చర్యలు చేపడుతున్నామని తెలిపారు.దోమల వృద్ధిని అరికట్టేందుకు నీటి నిల్వలను తొలగించడం,బ్లీచింగ్ పౌడర్,ఆయిల్ బాల్స్ పిచికారి చేయడం వంటి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. సీజనల్ వ్యాధులు, విష జ్వరాలు వ్యాప్తి చెందకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపడుతున్నామని, వ్యాధుల నియంత్రణపై పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఎవరికైనా జ్వర లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులను సంప్రదించి వైద్య చికిత్స పొందాలని తెలిపారు.అనంతరం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో నిర్మిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి, హాజీపూర్ మండలం గుడిపేటలో నిర్మితమవుతున్న ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ వైద్య రంగాన్ని బలోపేతం చేసే విధంగా చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రి, వైద్యులు, సిబ్బంది సంఖ్యను పెంపొందించేందుకు ప్రభుత్వం వైద్య కళాశాల నిర్మాణాలను చేపట్టిందని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, వైద్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### ..జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**కెరమెరి,సూర్య మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. బుధవారం కెరమెరి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలు, రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు.



ఆసుపత్రిలో పారిశుద్ధ నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వర్షాకాలంలో అంటూ వ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని సూచించారు. అనంతరం మండలంలోని మోదీ గ్రామంలో గల ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి మౌలిక వసతులు, తరగతి గదిలో విద్య బోధన పరిశీలించారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. పాఠశాలలో మౌలిక వసతుల మరమ్మత్తు పనులు త్వరగా పూర్తి చేయాలని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులకు స్వయంగా పాఠాలు బోధించారు. బోధన సమయంలో ఉపాధ్యాయులు చెప్పే విషయాలను విద్యార్థులు ఏకాగ్రతతో వినాలని, ఆసక్తిగా చదవాలని తెలిపారు. ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని సాధించే దిశగా పట్టుదలతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుంది

**- మహిళా సంఘాల వ్యాపారాలకు ప్రభుత్వం చేయూత అందిస్తుంది - అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం అండగా ఉంటుంది- రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, భూగర్భ గనుల శాఖ మంత్రి గడ్డం వివేకానంద**

**మొదటి పేజీ తరువాయి...**

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, పేదల సొంతింటి కల నెరవేరుస్తుందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రతి నెల 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా అందించడంతో పాటు 500 రూపాయలకే రాయితీ గ్యాస్ సిలిండర్ అందించడం జరుగుతుందని తెలిపారు. మహిళలకు రాష్ట్రమంతా ఉచిత బస్సు ప్రయాణం అందిస్తూ దాదాపు 18 వందల కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేసిందని, మహిళలపై ఒక్క పైసా భారం పడకుండా ఉచిత ప్రయాణం అందిస్తుందని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 10 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం అందిస్తుందని, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా దాదాపు 900 కోట్ల రూపాయలు లబ్ధిదారులకు అందించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రజాపంపిణీ వ్యవస్థలో చౌక ధరల దుకాణాల ద్వారా ఉచితంగా సన్న బియ్యం అందిస్తుందని, 3 నెలల సన్న బియ్యం అందించడం జరిగిందని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా రైతు భరోసా పథకం ద్వారా 9 వేల కోట్ల రూపాయలు వానాకాలం పంట సాగు ప్రారంభానికి ముందే రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని, రుణమాఫీ పథకంలో భాగంగా 23 వేల కోట్ల రూపాయలు రైతు రుణాలను మాఫీ చేయడం జరిగిందని తెలిపారు. దినసరి కార్మికులకు కనీస వేతన ధరను పెంపొందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, సింగరేణి సంస్థలో పొరుగు సేవల పద్ధతిలో పని చేస్తున్న కార్మికుల వేతనాలు పెంచేందుకు సింగరేణి సి.ఎం.డి తో మాట్లాడి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని తెలిపారు. చెన్నూర్ లో 3 వేల 882 నూతన రేషన్ కార్డులు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, 8 వేల 340 మందిని కార్డులలో భర్తీ చేయడం జరిగిందని తెలిపారు. రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం, ఆరోగ్యశ్రీ పథకం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందించడం జరుగుతుందని తెలిపారు. మహిళా సాధికారత కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని, మహిళా శక్తి సంబరాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వడ్డీ లేకుండా రుణ సదుపాయాన్ని కల్పించి బ్యాంకు లింకేజీ చేసి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే లక్ష్యంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. గత సంవత్సరం బ్యాంకు లింకేజీ ద్వారా 468 కోట్ల రూపాయలు అందించడం జరిగిందని, జైపూర్, మందమర్రి మండలాలకు చెందిన 1 వేయి 31 స్వయం సహాయక సంఘాల సభ్యులకు 2 కోట్ల 35 లక్షల రూపాయలు వడ్డీ లేని రుణం అందించడం జరిగిందని తెలిపారు. మహిళలు చిన్న పరిశ్రమలతో పాటు రైస్ మిల్లులు, పెట్రోల్ బంకులు వంటి వ్యాపారాలు చేసేందుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు వడ్డీ లేని రుణాలను అందించి వ్యాపారాలను స్థాపించి నిర్వహించేలా చేయూత అందిస్తుందని తెలిపారు. 5 లక్షల రూపాయల వరకు రుణ సదుపాయంలో 7 శాతం వడ్డీ రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను జిల్లాలో అధికారుల



సమన్వయంతో సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతుందని, సంక్షేమ పథకాల దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి అర్హత గల లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో, ప్రభుత్వ ఆసుపత్రిలో క్యాంటీన్లు ఏర్పాటు చేసేందుకు మహిళల సంఘాలకు అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లుల చెల్లింపులలో ఎలాంటి జాప్యం లేకుండా మంజూరు చేయడం జరుగుతుందని, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి మహిళ స్వయం సహాయక సంఘాలకు దాదాపు 50 లక్షల రూపాయలు అందించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో దాదాపు 510 పాఠశాలలలో అభివృద్ధి పనులు చేయడం జరిగిందని, ఈ విద్యా సంవత్సరంలో 7 వేల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరారని, ఇందులో స్వయం సహాయక సంఘాల సభ్యుల పాత్ర ఎంతో ఉందని తెలిపారు. విద్యార్థుల ఫేస్ రికగ్నైజేషన్ తో హాజరు తీసుకోవడం జరుగుతుందని, ఇప్పటి వరకు 70 శాతం హాజరు నమోదు అవుతుందని, దీనిని 85 నుండి 90 శాతానికి పెంపొందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చిన్న యూనిట్ తో వ్యాపారం ప్రారంభించి పెద్ద యూనిట్ ల వరకు ఎదిగేందుకు స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు. జిల్లాలో దాదాపు 6 వేల మంది మహిళలు రుణం పొంది యూనిట్లను ప్రారంభించి నిర్వహిస్తున్నారని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించేందుకు అధికార యంత్రాంగం సమన్వయంతో పని చేస్తుందని తెలిపారు.అనంతరం 161 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా 14 కోట్ల 80 లక్షల రూపాయల రుణ సదుపాయం చెక్కును అందించారు. 6 లక్షల 30 వేల 487 రూపాయల రుణబీమా చెక్కును 6 మంది లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి:ఆత్రం సుగుణక్క

**ఉట్నూర్, సూర్య మేజర్ న్యూస్ :** ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్లో ఈ నెల 25న నిర్వహించే మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క పిలుపునిచ్చారు.బుధవారం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు.ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా తన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాబ్ మేళాకు యువత తరలి రావాలని కోరారు.పెర్కగూడ జే.సి.ఎన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించే. ఈ జాబ్ మేళా లో 50 కంపెనీల ప్రతినిధులు పాల్గొంటున్నారని తెలిపారు.సుమారు వెయ్యికి పైగా ఉద్యోగాలు కల్పిస్తామని,టెన్త్, ఇంటర్, డిగ్రీ, ఇంజినీరింగ్, ఐటీఐ, ఫార్మసీ డిప్లొమా కోర్సులు చదివిన యువతీ యువకులకు అవకాశాలున్నాయని చెప్పారు.ప్రతిభ ఆధారంగానే ఉద్యోగం వస్తుందని, ప్రభుత్వ ఉద్యోగం అందరికీ రావడం కష్టమని అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం కనీసం 10 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని, తమ ప్రభుత్వం 60 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని తెలిపారు.ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించే జాబ్ మేళా వివరాల కోసం 8143402805,9492519669 సెల్ నంబర్లలో సంప్రదించాలన్నారు.ఈ సమావేశంలో ఎస్టి సెల్ రాష్ట్ర కన్వీనర్ సునీల్ జాదవ్,రాజవ్వ, అవినాష్,భూచ్చన్న నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## అర్హతగల క్రీడాకారులకే క్రీడా కోఆర్డినేటర్ పదవి ఇవ్వాలి

### -ఐఎన్‌టియుసి డిమాండ్

**శ్రీరాంపూర్, జూలై 23, సూర్య మేజర్ న్యూస్:**

కోల్ ఇండియా స్థాయిలో మెడల్స్ సాధించిన అర్హులైన క్రీడాకారులకే సింగరేణి సంస్థలో ఏరియా క్రీడా కమిటీ కోఆర్డినేటర్ పదవి ఇవ్వాలని ఐఎన్‌టియుసి జెట్టి శంకర్ రావు అధ్యక్షతన జనరల్ మేనేజర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా




హాజరైన కాంపల్లి సమ్మయ్య బెల్లంపల్లి రీజియన్ ఇంచార్జ్, సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు ఆధ్వర్యంలో యాజమాన్యాన్ని డిమాండ్ చేస్తూ, ఐఎన్‌టియుసి యూనియన్ తరపున మెమొరండాన్ని శ్రీరాంపూర్ ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ యన్. సత్యనారాయణ కి అందజేశారు. కార్పొరేట్ గైడ్‌లైన్స్ ప్రకారం, క్రీడా కోఆర్డినేటర్‌గా నియమితులయ్యే వ్యక్తి తప్పకుండా కోల్ ఇండియా స్థాయిలో మెడల్ సాధించి ఉండాలి, క్రీడా ఆర్గనైజేషన్ లో అంకిత భావం ఉన్న స్పోర్ట్స్ పర్సన్ అయిఉండాలి, అలాగే సంస్థలో కనీసం ఐదేళ్ల సర్వీసు కలిగి ఉండాలి. అయినప్పటికీ, గత కొంత కాలంగా ఈ నియామకాల్లో కార్పొరేట్ మార్గదర్శకాలను పక్కన పెట్టి, గుర్తింపు సంఘనాయకుల వత్తిడితో యాజమాన్యం అర్హతలులేని వారిని పైరవీల ద్వారా నియమిస్తున్న తీరును ఆయన తీవ్రంగా ఖండించారు. క్రీడా రంగాన్ని ప్రోత్సహించాలంటే, నిజమైన ప్రతిభావంతులైన క్రీడాకారులకే అవకాశాలు ఇవ్వాలని, అర్హతలున్న వారినే క్రీడా కోఆర్డినేటర్‌గా, ఈవెంట్స్ కెప్టెన్లుగా నియమించాలని యాజమాన్యాన్ని ఆయన కోరారు. కార్యక్రమంలో కేంద్ర ఉపాధ్యక్షులు గరిగస్వామి, తిరుపతి రాజు, ఏనుగు రవీందర్ రెడ్డి, జీవన్ జోయల్, శంకర్రావు, చాట్ల అశోక్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీరామ్ శెట్టి నరేందర్, ఏరియా కార్యదర్శి యు ప్రసాద్, రౌతు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వైద్యులు సమయపాలన పాటించాలి

### పాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు, సిబ్బంది, సమయపాలన పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ అన్నారు

**నస్పూర్ జూలై 23, సూర్య మేజర్ న్యూస్:**

నస్పూర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను బుధవారం ఆయన సందర్శించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు



చేయాలని, వైద్యులు వైద్య సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలని అన్నారు. ప్రస్తుతం వర్షాకాలం సీజనల్ వ్యాధులు ఉన్నందున, సాయంత్రం వేళలో ఒక వైద్య సిబ్బంది, ఉండే విధంగా చర్యలు చేపట్టాలని, అన్నారు. అదేవిధంగా వైద్యులు, వైద్య సిబ్బంది వివరములను అందుబాటులో ఉంచాలని, అన్నారు. నస్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, జనరల్ సెలవు ఉన్న రోజున, ఒక వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని, దానికోసం యాక్షన్ ప్లాన్స్ సిద్ధం చేసుకోవాలని, అన్నారు. ఇంటింటికి తిరిగి వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ వెంకటేష్ నస్పూర్ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, నర్సింగ్ ఆఫీసర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఏనాడు నిజాలు మాట్లాడలేదు

### - మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు

**లక్షెట్టిపేట, జూలై 23, సూర్య మేజర్ న్యూస్:**

ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అబద్ధాలు తప్ప ఏనాడు నిజాలు మాట్లాడలేదని మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు ధ్వజమెత్తారు. బుధవారం పట్టణంలో నూతనంగా ప్రారంభించబడిన ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మేము అధికారంలో ఉన్నపుడు సుమారు 8 కోట్ల నిధులతో అప్పుడున్న ఆరోగ్య శాఖామంత్రి హరీష్ రావు చేతుల మీదుగా భూమి పూజ చేసింది నిజం



కాదా..? అన్నారు. ఇటీవల నిర్మాణాన్ని పూర్తి చేసుకొని ప్రారంభించబడ్డ ప్రభుత్వ ఆసుపత్రి కి మా శిలాఫలకాన్ని పెట్టకపోవడం వెనుక ఆయన దుర్బుద్ధి ఏంటో ప్రజలు గ్రహించాలన్నారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి భూమి పూజ చేసినవారి శిలాఫలకాన్ని పెట్టాలని డిమాండ్ చేశారు. మీరు పెట్టకపోయినా ఖచ్చితంగా రాబోయేది బి ఆర్ ఎస్ ప్రభుత్వమే అని అప్పుడు మా శిలాఫలకాన్ని బ్రహ్మాండంగా మేము ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం ఇప్పుడున్న ఎమ్మెల్యే 2013 లో ఎమ్మెల్సీగా ఉన్నపుడు నేను రాసిన లేఖ వల్లే ఆసుపత్రి వచ్చిందని ఒక ప్రెస్ మీట్ లో చెప్పారు దీనికి మీ స్పందన ఏంటని ఓ విలేకరి ప్రశ్నించగా 2013 లో లేఖ రాస్తే ఆసుపత్రి మంజూరు అయిందనడం పచ్చి అబద్ధం అంటూ ఎమ్మెల్యే మాటలను మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు ఖండించారు. ఏనాడు ప్రభుత్వ ఆసుపత్రి వైపు కన్నెత్తి చూడని ఆయన ఆసుపత్రి మంజూరు గురించి మాట్లాడటం చాలా విడ్డూరంగా ఉందన్నారు. సొమ్మొకరిది సోకు మరొకరిది అన్నట్టు మేము నిర్మించిన ఆసుపత్రిని మీరు రిబ్బన్ కట్ చేసినంత మాత్రాన నిజం దాగుతుందా అని వ్యంగస్త్రాలు సంధించారు. ప్రజలు అన్ని గ్రహిస్తున్నారని త్వరలోనే రానున్న స్థానిక ఎన్నికల్లో వారికి తగిన బుద్ధి చెప్తారని ఆశాభావం వ్యక్తపరిచారు. చిరు వ్యాపారులకోసం ఇంటిగ్రేటెడ్



మార్కెట్ నిర్మిస్తే ఈయన వచ్చి అది ఇంటిగ్రేటెడ్ హాస్టల్ అంటూ వ్యాపారుల బ్రతుకులను బురదలో తోసేసాడని ఇప్పుడు వాళ్ళ పరిస్థితి ఏంటని ? ప్రశ్నల వర్షం కురించారు. ఎండకు, వర్షంలో, బురదలో, రోడ్లమీద ప్రాణాలు ఒళ్ళో పెట్టుకుని వాళ్ళు జీవనోపాధి చేసుకుంటుంటే.! వారిని చూస్తే కాస్తైనా కనికరం అనిపించట్లేదా? అని ఆవేదన వ్యక్తపరిచారు. ఎమ్మెల్యే కు చిత్తశుద్ధి ఉంటే ఇకనైనా ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను ప్రారంభించి చిరు వ్యాపారస్తులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలు అన్ని గ్రహిస్తున్నారని చాలా జాగ్రత్తగా పరిపాలన చేయాలని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు కు మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు సూచించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ నల్మాస్ కాంతయ్య మాట్లాడుతూ.. మా పనులకు గుర్తింపు రాకుండా చేయడమే లక్ష్యంగా ఎమ్మెల్యే పని చేయడం సరైన పద్ధతి కాదని ఎమ్మెల్యే పై విరుచుకుపడ్డారు. ప్రభుత్వం మారినంత మాత్రాన ప్రజల గుండెల్లో నుండి మేము చేసిన మంచి పనులు చెరిగి పోతాయా? అని ప్రశ్నించారు. ఇకనైనా పెండింగ్‌లో ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌నుప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. అంతకుముందు పలు వార్డులను పరిశీలించిన ఆయన రోగులను పలకరించి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలోని సౌకర్యాలను, కొరతగా ఉన్న వైద్య సిబ్బంది గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్, మాజీ డీసీఎమ్మెస్ చైర్మన్‌లు తిప్పని లింగయ్య, కేతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ, మండల అధ్యక్షులు పాదం శ్రీనివాస్, చుంచు చిన్నయ్య, సర్పంచ్‌లు గోళ్ల రవీందర్, సురేష్, పురుషోత్తం, సుధాకర్, మాజీ కౌన్సిలర్లు శ్రీకాంత్, మెట్టు కళ్యాణి రాజు, మండల యూత్ అధ్యక్షులు అంకతి గంగాధర్, ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ చాంద్, నాయకులు బత్తుల సత్తయ్య, అన్వర్, రామూర్తి, వెంకటేష్, మారుతీ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలకు పొంగిన ఎర్రవాగు

## వాగులో చిక్కుకొని బైటపడ్డ రైతు కుటుంబం కొట్టుక పోయన ట్రాక్టర్

**భీమిని,సూర్య మేజర్ న్యూస్:**

వ్యవసాయ పనుల కోసం చేనుకు వెళ్లిన ఓ రైతు కుటుంబం వర్షం తో పని సాగక తిరిగి ఇంటికి చేరే క్రమంలో ఎర్ర వాగులో చిక్కుకొని అదృష్ట వశాత్తు సురక్షితంగా బైటపడ్డ సంఘటన బుధవారం చోటు చేసు కొన్నది. రైతులు ట్రాక్టర్ సాయంతో భీమిని మండలం చిన్న తిమ్మపూర్ ఎర్రవాగును దాటేందుకు ప్రయత్నిస్తుండగా వరద ఉధృతి అమాంతం పెరగడంతో ట్రాక్టర్ వాగులో గల్లంతైంది, ట్రాక్టర్‌లో ప్రయాణిస్తున్న నలుగురు వరదలో కొంత దూరం..కొట్టుకుపోయారు. దొరికిన చెట్టుకొమ్మ సాయంతో ఒడ్డు చేరారు, తప్పిన ప్రమాదంలో కన్నెపల్లి మండలం జంగంపల్లికి చెందిన బోరు కుంట రాజం తన భార్య, మరో ఇద్దరు కూలీలు ఉన్నారు.



## సోషల్ మీడియా గ్రామీణ ప్రాంత కమిటీ ఏకగ్రీవ ఎంపిక

**ఖానాపూర్ రూరల్ జూలై 23 సూర్య మేజర్ న్యూస్**

ఖానాపూర్ గ్రామీణ ప్రాంత బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ గా భుక్య నితిన్, కో కన్వీనర్లు గా గడ్డం సాయికుమార్, బొంత భీమేష్, సభ్యులుగా మోతే రవీందర్, అడిదెల మహేష్, బంక సన్నీలు ఎంపికైనట్టు ఖానాపూర్ బిజెపి మండల అధ్యక్షులు పుప్పాల ఉపేందర్ తెలిపినారు.

## జీఓ 49 పై అసత్య ప్రచారాలు నమ్మొద్దు-ఎంపీ, ఎమ్మెల్సీ

**కాగజ్నగర్, జూలై 23, సూర్య మేజర్ న్యూస్:**

జిఓ నెంబర్ 49 పై బిజెపి, బిఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తూ, ప్రజలను తప్పుతోవ పట్టిస్తున్నారని మాజీ ఎంపీ సోయం బాబురావు, ఎమ్మెల్సీ దండే విటల్ అన్నారు. జిల్లా కాంగ్రెస్ ఎమ్మెల్సీలు,



ఎమ్మెల్యేల కృషి ఫలితంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జీవో 49 ని నిలుపుదల చేసినట్లు వారు పేర్కొన్నారు. గతంలో 2023 లో అప్పటి బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు జీవో నెంబర్ 49 కి అనుకూలంగా సంతకాలు పెట్టి ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు. జీవో 49 అమలు పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వం దేనని, ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వంపై అర్థం లేని నిందలు వేయడం మానుకోవాలని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబుకు హితవు పలికారు. జీవో 49 అమలు జరిగితే ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు ఎమ్మెల్యే తన పదవికి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విశ్వ ప్రసాద్ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ దస్తగిర్, కాగజ్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గజ్జిరామయ్య తదితరులు పాల్గొన్నారు.

## సారంగాపూర్ పోలీస్ స్టేషన్ రికార్డులను తనిఖీ-ఏఎస్పీ రాజేష్ మీనా

**సారంగాపూర్, జూలై 23, సూర్య మెజర్ న్యూస్**

వార్షిక తనిఖీ లలో భాగంగా నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీనా సారంగాపూర్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను, వివిధ కేసులలో సీజ్ చేసిన, వాహనాలను పరిశీలించి కేసుల వివరాలు తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ లోని రిసెప్షన్ సెంటర్



ను సందర్శించి రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధి భౌగోళిక పరిస్థితులు పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయి,వాటి నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను గురించి మండల ఎస్సై శ్రీకాంత్ ను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ రికార్డ్స్, హిస్టరీ షీట్స్, మండల భౌగోళిక స్థితి,నేరాల నమోదు,కేసుల స్థితిగతులు,కోర్టు క్యాలెండర్,తదితరాంశాలను క్షుణ్ణంగా పరిశీలించి వివరాలను తెలుసుకున్నారు.సిబ్బంది ఆరోగ్య పరిస్థితిలపై ఆరా తీశారు.అనంతరం పోలీసు అధికారులతో కలిసి స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారదర్శకంగా పోలీసింగ్ ఉండాలని, డయల్ 100 కాల్స్ పై వేగంగా స్పందించాలని, ప్రజా ఫిర్యాదులపై తక్షణ స్పందనతో పాటు మర్యాదపూర్వకంగా ఫిర్యాదులను స్వీకరించాలని ఆయన సిబ్బందికి సూచించారు. నేరాల నియంత్రణకు కృషి చేయాలని, నిబద్ధతతో పనిచేసే సిబ్బందికి ప్రోత్సాహకాలు అందజేస్తామని ఆయన తెలిపారు. ఈ తనిఖీల్లో రూరల్ సిఐ ఎం. కృష్ణ, రూరల్ సర్కిల్ ఎస్సై లింబాద్రి, ఉన్నారు.

## రూరల్ సీఐ గా బాధ్యతలు స్వీకరించిన కుమారస్వామి

**కాగజ్నగర్ జులై 23 సూర్య మేజర్ న్యూస్**

కాగజనగర్ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని కాగజ్‌నగర్ రూరల్ నూతన పోలీస్ ఇన్స్ పెక్టర్ (సీఐ) గా కె. కుమారస్వామి పదవీ బాధ్యపతలు స్వీకరించారు. ఇక్కడ సి ఐ గా పని చేసిన శ్రీనివాసరావును పోలీసు శాఖ ఉన్నతాధికారులు బెల్లంపల్లికి బదిలీ చేయగా ఆయన స్థానంలో తాండూర్ సీఐగా సేవలందిస్తున్న కే. కుమారస్వామిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. బుధవారం తన కార్యాలయంలో రూరల్ సీఐ కె కుమారస్వామి విలేకరులతో మాట్లాడుతూ రూరల్ సర్కిల్ పరిధిలోని ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక కృషి చేస్తానని హామి ఇచ్చారు. జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆధ్వర్యంలో నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ ప్రాంత ప్రజలు కూడా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లాలో కెరమెరి మండల కేంద్రంలో గల వెనుకబడిన తరగతుల బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా సందర్శించి వంటశాల, వంటకు వినియోగిస్తున్న సరుకుల నాణ్యత, సామాగ్రినిలో చేసే గది పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యారంగా అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యా అభ్యసిస్తున్న విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, వంటలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని తెలిపారు. ఎట్టి పరిస్థితులలో నాసిరకం సరుకులు, కాలం చెల్లిన సరుకులను వినియోగించకూడదని, ఒకవేళ వినియోగించినట్లయితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వసతి గృహాన్ని ప్రతిరోజు శుభ్రపరచాలని, విద్యార్థులకు అందించే భోజనంలో నాణ్యమైన గుడ్లను వినియోగించాలని, వంట వాడే సరుకులను క్రమ పద్ధతిలో నిల్వ చేయాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పర్యవేక్షించాలని తెలిపారు. అనంతరం విద్యార్థులకు బ్లాంకెట్లు అందించారు. అనంతరం మండల కేంద్రంలోని హాక సేవా కేంద్రాన్ని సందర్శించి యూరియా నిల్వలు, స్టాకు రిజిస్టర్ ను పరిశీలించారు. రైతులకు పంట సాగులు ఎలాంటి ఇబ్బందులు రాకుండా యూరియా,ఇతర పిచికారి మందులు అందుబాటులో ఉంచాలని, ఎట్టి పరిస్థితులలో యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యవసాయ అధికారులు రైతులకు యూరియా, ఇతర మందుల వినియోగంపై అవసరమైన సూచనలు అందించాలని, నిషేధిత గడ్డి మందుల వాడకాన్ని నియంత్రించాలని తెలిపారు. రైతులకు అవసరమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ (యు) వ్యవసాయ సంచాలకులు వెంకటి, మండల ప్రత్యేక అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, వసతి గృహ సంక్షేమ అధికారి, హాక కేంద్రం నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

# సి.ఎం.ఆర్. లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల బ్యూరో,జులై 23, సూర్య మేజర్ న్యూస్ :** జిల్లాలోని రైస్ మిల్లులకు కేటాయించిన సి.ఎం.ఆర్. లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్యతో కలిసి జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు, రైస్ మిల్లర్లతో సి.ఎం.ఆర్. లక్ష్యాల సాధనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని రైస్ మిల్లులకు సామర్థ్యానికి అనుగుణంగా సి.ఎం.ఆర్. లక్ష్యాలను కేటాయించడం జరిగిందని, ప్రక్రియ వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 2023 - 24 సంవత్సరం రబీ కి సంబంధించిన సి.ఎం.ఆర్. లక్ష్యాలను ఈ నెల 27వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. 2024 - 25 సంవత్సరం రబీకి సంబంధించి సి.ఎం.ఆర్. ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. డిఫాల్టర్ రైస్ మిల్లులకు ధాన్యాన్ని కేటాయించడం జరగదని, లక్ష్యసాధనలో అలసత్వం వహించిన రైస్ మిల్లర్లపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు ధాన్యం కేటాయించిన రైస్ మిల్లులను సందర్శించి కేటాయించిన ప్రకారం ధాన్యం నిల్వల వివరాలను పరిశీలించి నివేదిక సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, రైస్ మిల్లర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు నల్మాసు కాంతయ్య, రైస్ మిల్లుల యజమానులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా చర్యలు

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,జులై 23, సూర్య మేజర్ న్యూస్ :** జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో టాస్క్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాబ్ మేళా కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ, టాస్క్ మేనేజర్ సాయికుమార్, వివిధ సంస్థల ప్రతినిధులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించేందుకు అనేక చర్యలు




చేపట్టడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ద్వారా నిరుద్యోగ యువతకు ఉచిత ఉపాధి నైపుణ్య శిక్షణ అందించి ఉద్యోగ అవకాశాలను కల్పించడం జరుగుతుందని తెలిపారు. బుధవారం నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో 316 మంది నిరుద్యోగ యువత హాజరు కాగా 45 మంది అభ్యర్థులను వివిధ సంస్థలలో ఉపాధి కల్పించేందుకు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు భవిష్యత్తులో మరిన్ని జాబ్ మేళాలు నిర్వహించడం జరుగుతుందని, అర్హత గల అభ్యర్థులు జాబ్ మేళా అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి కార్యకర్తలు

## స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలి

### - బిజెపి మండల అధ్యక్షుడు బోయిన్ వాడ్ అమోల్

**సిరికొండ, సూర్య మేజర్ న్యూస్** బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామాలలో స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని బిజెపి మండల అధ్యక్షుడు బోయిన్ వాడ్ అమోల్ బుధవారం మండల కేంద్రంలో బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ముఖ్య అతిథులుగా ప్రవారి కదం బాబారావ్ పటేల్ హాజరు అయ్యారు.ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ నరేంద్ర మోడీ అభివృద్ధి పథకాలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామం నుండి బిజెపి పార్టీ తరఫున సర్పంచులుగా,వార్డు మెంబర్‌గా ,ఎంపిటిసిలుగా, జెడ్పీటీసీగా పోటీ చేయాలని అన్నారు.మండల పార్టీ అధ్యక్షుడు బోయిన్ వాడ్ అమోల్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు గ్రామాలలో అనేకమైన అభివృద్ధి పనులకు బిజెపి ప్రభుత్వం ముందుండి పనులకు అభివృద్ధి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు, మాధవ్ రావ్, మాజీ ఎంపిపి పెందూర్ అమృత్ రావ్, మాజీ కోఆప్షన్ సభ్యులు మానిక్ రావ్, గోర్పుండ్ బాలాజీ, విలాస్, నాందేవ్,గంగాధర్,మారుతి,భగవాన్,సునీల్‌పటేల్,పాండురంగ్, శివాజీ, రామ్,చరణ్,బిజెపిపార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ పత్రాలు సృష్టించిన వారిలో ఒకరి అరెస్టు,ఇద్దరు పరారీ. - మావల సీఐ కే.స్వామి

**ఆదిలాబాద్ జులై 23సూర్య మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు చట్ట వ్యతిరేక పనులకు పాల్పడుతున్న భూఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని మావల పిఎస్ సీఐ కే స్వామి తెలిపారు.ఆదిలాబాద్‌లోని స్థానిక కేఆర్కే కాలనీకి చెందిన సలీమా బేగం,భర్త ఎం.ఏ. అజీజ్ ప్లాటుకు సంబంధించి నకిలీ పత్రాలు సృష్టించి మోసం చేసిన కేసులో ఏ3)ఆదేడు రవి,నివాసం తాటిగూడని రిమాండ్‌కు తరలించినట్లు,మరో ఇద్దరు మహిళలు పరారీలో ఉన్నట్లు మావల పీఎస్ సీఐ కె.స్వామి బుధవారం తెలియజేశారు.కాలనీలోని సర్వే నెంబరు 68లో గల ప్లాటు నంబరు 318కి నకిలీ పత్రాలను సృష్టించిన ముగ్గురిపై బాధితురాలి కుమారుడు ఎం.ఏ.వసీం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు.కేసులో మరో ఇద్దరు నిందితులు తాటిగూడకు చెందిన ఏ1)మోర విజయలక్ష్మీ,భర్త కిష్టన్న,ఏ2)జంజిరాల వరలక్ష్మీ,భర్త శ్రీ రామ్ పరారీలో ఉన్నారని తెలియజేశారు.

# నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా చర్యలు..జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,జులై 23, సూర్య మేజర్ న్యూస్ :** జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా ఉపాధి శిక్షణ శాఖ, టాస్క్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాబ్ మేళా కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ, టాస్క్ స్టేట్ హెడ్ నవీన్ రెడ్డి, మేనేజర్ సాయికుమార్, వివిధ సంస్థల ప్రతినిధులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించేందుకు అనేక చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ద్వారా నిరుద్యోగ యువతకు ఉచిత ఉపాధి నైపుణ్య శిక్షణ అందించి ఉద్యోగ అవకాశాలను కల్పించడం జరుగుతుందని తెలిపారు. బుధవారం నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో 313 మంది నిరుద్యోగ యువత హాజరు కాగా 290 మందికి ఇంటర్వ్యూలు నిర్వహించి 92 మంది అభ్యర్థులను వివిధ సంస్థలలో ఉపాధి కల్పించేందుకు ప్రాథమికంగా ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు భవిష్యత్తులో మరిన్ని జాబ్ మేళాలు నిర్వహించడం జరుగుతుందని, అర్హత గల అభ్యర్థులు జాబ్ మేళా అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సోమగూడెంలో ఘనంగా ఎల్లమ్మ తల్లి బోనాలు

**కాసిపేట, జులై 23, సూర్య మేజర్ న్యూస్ :** కాసిపేట మండలంలోని సోమగూడెం గ్రామంలో బుధవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ తల్లి బోనాల పండుగను వైభవంగా నిర్వహించారు. సోమగూడెంతో పాటు చుట్టు పక్కల గ్రామాల మహిళలు భారీగా తరలి వచ్చారు. గ్రామంలో డప్పుచప్పుళ్ళు, నృత్యాలతో ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి మొక్కులు సమర్పించుకున్నారు. మహిళలు అధిక సంఖ్యలో అమ్మవారికి బోనాలతో వచ్చి భక్తి శ్రద్ధలతో నైవేద్యాన్ని సమర్పించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొరికొప్పుల ప్రమీలా గౌడ్, రాజ్య లక్ష్మీ, వెంకట లక్ష్మీ, కొయ్యాడ శ్రీనివాస్, ప్రశాంత్, రామా గౌడ్, మహిళలు భారీగా పాల్గొన్నారు.





# వర్ష కాలం.. పాముల భయం !



◆ **వానాకాలంలో పొంచి ఉన్న ముప్పు**

◆ **విష పురుగులతో ప్రాణాపాయం**

◆ **ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరి**

**లక్షెట్టిపేట,సూర్య మేజర్ న్యూస్**

ప్రత్యేక కథనం:

వానాకాలం ప్రారంభం కాగానే ఖాళీ స్థలాలు చిత్తడిగా మారుతాయి. నీటి మడుగులు ఏర్పడి కప్పలు సంచరిస్తుంటాయి. అంతేకాకుండా ఆ ప్రాంతంలో విపరీతంగా గడ్డి మొలుస్తుంది. ఈ క్రమంలో ఆయా ప్రదేశాల్లో విష పురుగులు సంచరించే అవకాశం ఉంటుంది. ఏ మాత్రం పొరపాటున ఉన్న కాటేసే ప్రమాదం ఉంటుంది. అందుకే అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా రైతులు, కూలీలు అటవీ ప్రాంతాలకు దగ్గరగా ఉండే వారు నివాసాలకు సమీపంలో ఉన్నవారు జాగ్రత్తగా మెలగాలి. గ్రామీణ ప్రాంతాల్లో పాములు ఎక్కువగా సంచరిస్తుంటాయి. గుడ్లను ఈ కాలంలో పిల్లలను చేస్తాయి. కప్పలు కూడా బయటకు వచ్చే కాలం ఇదే అందుకు వాటిని వేటాడేందుకు పాములు తిరుగుతుంటాయి. అటవీ ప్రాంతాల్లో పొలం గట్లలో, పొలాల్లో ఎక్కువగా తిరుగుతుంటాయి. మన ప్రాంతాల్లో తాచుపాము, కట్లపాము, రక్తపింజర తదితర విషపూరిత పాములు ఎక్కువగా ఉండగా వాటి కాటుకు గురైన బాధితులకు వెంటనే వైద్యం అందకపోతే ప్రాణాలు కోల్పోయే ప్రమాదం కూడా ఉంటుందని వైద్యులు చెబుతున్నారు.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు..**

– రాత్రి సమయాల్లో పొలాల్లో తిరిగే వాళ్లు అక్కడ నిద్రించే వారు టార్చ్ లైట్ ఉంచుకోవాలి.
– ఎప్పటికప్పుడు పరిసరాలను పరిశుభ్రం చేసుకోవాలి.
– పెట్రోల్, కిరోసిన్, వెల్లుల్లి వాసనకు పాములు భరించలేవు. – పాములు ఎక్కువగా ఉండే చోట సమయానుకూలంగా వీటిని ఉపయోగించాలి.
– రాత్రి సమయంలో గడ్డివాములో రోజు తిరిగే రైతులు, కూలీలు మోకాళ్ల వరకు రబ్బరు బూట్లు ధరించడం మంచిది.
– ఇల్లు కార్యాలయాల్లో పొదలు లేకుండా చూసుకోవాలి.

చెబుతున్నారు.

**పాము ఎప్పుడు కాటేస్తుంది అంటే..**

పొలం గట్లు, కాలువ గట్లు, పశువుల పాకలు, గుబురు ప్రదేశాలు, పొదలు, గడ్డివాములు, పాడుబడిన ఇల్లు, కట్టెలు, పెంటదిబ్బల్లో విష పురుగులు, బల్లులు, తొండలను వేటాడి తింటాయి. ఇలాంటి ప్రాణులు అక్కడ ఎక్కువగా సంచరిస్తుంటాయి. పాములు కూడా అక్కడే తిష్టవేస్థాయి. పాములకు చెవులు వినపడటం అప్పటికి వాటి శరీరం కింద ఆ భాగంగా ఉండే ప్రత్యేక శబ్దం ప్రకంపనలను గ్రహిస్తాయి. వేడి ప్రవహించే జంతువులు మనుషులు గుర్తించి కాటేస్తాయి. సాధారణంగా పంట పొలాల్లో తిరిగే పాములు చాలా వరకు విషపూరితం కావు. పాములకు ప్రాణ భయం ఉన్నప్పుడు ఏకాంతానికి భంగం కలిగినప్పుడు వాటిని వేటాడేటప్పుడు మాత్రమే కాటేస్తాయి.

**పాముల విష ప్రభావం**

కట్ల పాము కాటేసిన క్షణాల్లో విషం రక్త కణాల్లో కలుస్తుంది. ప్రమాద తీవ్రతను దృష్టిలో ఉంచుకుని వెంటనే ఆసుపత్రిలో చేర్చాలి. నాగుపాము కాటేసిన 15 నిమిషాల్లో శరీరంలోకి విషం ఎక్కుతుంది. రక్తపింజర కాటేసిన రెండు గంటల తర్వాత విషం శరీరంలోకి ఎక్కుతుంది. అలాగే జెర్రిపోతు విషం ఉండదు. అయితే కాటు వేసిన చోట చికిత్స చేయించడానికి ఆసుపత్రికి తీసుకెళ్లాలి.

**విష పూరిత పాము కరిస్తే కనిపించే లక్షణాలు**

శరీరమంతా నీలి రంగులోకి మారుతుంది. రక్తపోటు తక్కువగా ఉంటే స్పృహకోల్పోతారు. పాము కరిచిన చోట నొప్పి వాపు ఉంటుంది. కొందరిలో పొక్కులు దద్దుర్లు కనిపిస్తాయి. నోటి నుంచి నురుగు వస్తుంది. ఆయాస పడతారు. శరీరమంతా చెమటలు పట్టి కోమాలోకి వెళ్తారు. గుండె సాధారణ స్థాయి కన్నా రెట్టింపుగా కొట్టుకుంటుంది.

**పాము కరిచినప్పుడు ఆందోళన చెందవద్దు.**

**- డాక్టర్. ఆకుల శ్రీనివాస్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్, లక్షెట్టిపేట.**



పాము కాటుకు గురైన వ్యక్తి ఆందోళన చెందకుండా ఉండాలి. పక్కన ఎవరైనా ఉంటే బాధితులకు ధైర్యం చెప్పేందుకు ప్రయత్నించాలి.
కాటు వేసిన పైభాగంలో వెంటనే తాడు గుడ్డతో లేదా గడ్డితో కొంత శరీరంలో రక్త సరఫరా కాకుండా బిగించి కట్టాలి. కాటు వేసిన శరీరంపై భాగంలో పదునైన బ్లేడ్ తో కాటు చేసి ఈ రక్తం కారనివ్వాలి. పాముకాటుకు గురైన వ్యక్తిని నిపించవద్దు. పరుగు పెట్టించవద్దు. పసర్లు నాటు మందులు మాత్రలు అని కాలయాపన చేయకుండా తక్షణమే దగ్గరలో ఉన్న ఆసుపత్రికి తీసుకెళ్లాలి. పాముకాటుకు గురైన వారు ఆసుపత్రి లోకి వెళ్లి ఏ పాము కరిచింది. స్పష్టంగా చెబితే చికిత్స సులువుగా ఉంటుంది. ఒకవేళ పాము ఏదో తెలియకపోయినా లక్షణాలను బట్టి కూడా వైద్యం చేస్తారు. ఆసుపత్రిలో పాముకాటుకు సంబంధించిన యాంటీ స్నేక్ వినోమ్ ఇంజక్షన్లు అందుబాటులో ఉన్నాయి. పాము కరిచిన వెంటనే ఆలస్యం చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకుని ఆసుపత్రికి తీసుకెళ్లాలి. ముఖ్యంగా వర్షాకాలంలో పాములు ఎక్కువగా సంచరిస్తాయి. పొలాలకి వెళ్ళే రైతులు, కూలీలు, బయట ఆడుకునే పిల్లలు అప్రమత్తంగా ఉండాలి.

---

## విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**కెరెమెరి,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ సతి గృహాలలో



విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లాలో కెరమెరి మండల కేంద్రంలో గల వెనుకబడిన తరగతుల బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా సందర్శించి వంటశాల, వంటకు వినియోగిస్తున్న సరుకుల నాణ్యత, సామాగ్రినిలో చేసే గది పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యారంగా అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యా అభ్యసిస్తున్న విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, వంటలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని తెలిపారు. ఎట్టి పరిస్థితులలో నాసిరకం సరుకులు, కాలం చెల్లిన సరుకులను వినియోగించకూడదని, ఒకవేళ వినియోగించినట్లయితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వసతి గృహాన్ని ప్రతిరోజు శుభ్రపరచాలని, విద్యార్థులకు అందించే భోజనంలో నాణ్యమైన గుడ్లను వినియోగించాలని, వంట వాడే సరుకులను క్రమ పద్ధతిలో నిల్వ చేయాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పర్యవేక్షించాలని తెలిపారు. అనంతరం విద్యార్థులకు బ్లాంకెట్లు అందించారు. అనంతరం మండల కేంద్రంలోని హాక సేవా కేంద్రాన్ని సందర్శించి యూరియా నిల్వలు, స్టాకు రిజిస్టర్ ను పరిశీలించారు. రైతులకు పంట సాగులు ఎలాంటి ఇబ్బందులు రాకుండా యూరియా, ఇతర పిచికారి మందులు అందుబాటులో ఉంచాలని, ఎట్టి పరిస్థితులలో యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యవసాయ అధికారులు రైతులకు యూరియా, ఇతర మందుల వినియోగంపై అవసరమైన సూచనలు అందించాలని, నిషేధిత గడ్డి మందుల వాడకాన్ని నియంత్రించాలని తెలిపారు. రైతులకు అవసరమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ (యు) వ్యవసాయ సంచాలకులు వెంకటి, మండల ప్రత్యేక అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, వసతి గృహ సంక్షేమ అధికారి, హాక కేంద్రం నిర్వహకులు, రైతులు పాల్గొన్నారు.

---

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

**గుడిహత్నూర్ జులై 23 మేజర్ సూర్య న్యూస్:**




ఉపాధ్యాయుల వివిధ సమస్యలను పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ రాష్ట్ర నాయకుడు గణేష్ రాథోడ్ అన్నారు. ఆయన ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని బుధవారం మండల తాహసిల్దార్ కవిత రెడ్డికి మెమోరండం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న జిపిఎఫ్ బిల్లులు, మెడికల్ బిల్లులు, పిఆర్సి, డి ఏ లు, ఉపాధ్యాయుల ప్రమోషన్ లు వంటి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. లేనిపక్షంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భూమన్న, జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.

---

## విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి.ఏఎస్ఐ స్రవంతి

**గుడిహత్నూర్ జూలై 23 మేజర్ సూర్య న్యూస్:**

విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని షి టీం ఏఎస్ఐ స్రవంతి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు షి టీం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎవరైనా ఈవ్ టీజింగ్,ఆరాస్ మెంట్ చేస్తే షి టీం కు తెలపాలన్నారు. ఆకతాయిలు, పోకిరి లతో జాగ్రత్తగా ఉండాలన్నారు. ఇన్స్టాగ్రామ్, సోషల్ మీడియా జోలికి వెళ్లకుండా వీటికి దూరంగా ఉంటూ సైబర్ నేరాలతో జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఆరే శ్రీనివాస్ షి టీం కానిస్టేబుల్లు వాణి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# అధికారులు ప్రతిరోజు ఒక పాఠశాలను సందర్శించాలి

## -జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

అధికారులు తమ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలలో ప్రతిరోజు ఒక పాఠశాలను సందర్శించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారితో కలిసి జిల్లాలోని అన్ని మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారులు,మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో వసతి గృహాల సందర్శన, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల వేగవంతం, వన మహోత్సవం - 2025 లక్ష్యాల సాధన, ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ పథకం క్రింద ఇండ్ల లబ్ధిదారుల ధ్రువపత్రాల సర్వే, ప్రధానమంత్రి జన్ మన్ పథకం క్రింద పివిటిజి.లకు ఇండ్ల మంజూరు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, గ్రామపంచాయతీలలో పారిశుధ్య నిర్వహణ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మండలాలలో గల ప్రభుత్వ విద్యా సంస్థలకు అధికారులు తమకు కేటాయించిన పాఠశాలలలో ప్రతిరోజు ఒక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు ఏదైనా




సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం మెనూ ప్రకారం అందించేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, నాణ్యమైన విద్య అందించే విధంగా ఉపాధ్యాయుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యాసంస్థలను పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు ఈ నెల చివరి వరకు 100 శాతం పనులు ప్రారంభించే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం క్రింద మంజూరైన ఇండ్లను సర్వే నిర్వహించి వివరాలను సంబంధిత పోర్టల్ లో నమోదు చేయాలని, ప్రధానమంత్రి జన్ మన్ పథకం కింద పి.వి.టి.జి. లకు మంజూరైన జిల్లా వివరాలను సర్వే నిర్వహించి ఆధార్ ధర ధృవపత్రాలను పోర్టల్ లో నమోదు చేయాలని తెలిపారు. గ్రామాలలో పారిశుధ్య పనులు చేపట్టాలని, డెంగ్యూ, చికెన్ గున్యా ఇతర సీజనల్ వ్యాధులు ప్రబలకుండా నివారణ చర్యలు చేపట్టాలని, దోమల బుద్ధిని అరికట్టేందుకు ఆయిల్ బాల్స్, బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయాలని, నీటి నిల్వలు లేకుండా ఎప్పటికప్పుడు తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గర్భిణులను ప్రసవం కొరకు సురక్షిత ప్రాంతాలకు తరలించి సుఖ ప్రసవం జరిగేలా వైద్య సిబ్బంది చర్యలు తీసుకోవాలని తెలిపారు. భారీ వర్షాల దృష్ట్యా ప్రజలను అప్రమత్తం చేయాలని, లోతట్టు ప్రాంతాలు, వరద ప్రభావిత ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు స్థలాలను గుర్తించాలని తెలిపారు. వనమహోత్సవం క్రింద జిల్లాకు కేటాయించిన లక్ష్యాన్ని ఆగస్టు 15వ తేదీలోగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ, హౌసింగ్ పి.డి.వేణుగోపాల్,డివిజనల్ పంచాయతీ అధికారి ఉమర్ హుస్సేన్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల్లో బిజెపి హవా కాయం

## - జిల్లా అధ్యక్షుడు బ్రహ్మనందం

**తలమడుగు జులై 23 సూర్య మేజర్ న్యూస్:**

స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి విజయోత్సవ సంబరాలను చూపిస్తామని జిల్లా అధ్యక్షులు బ్రహ్మనందం అన్నారు. తలమడుగు



మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు పతంగి బ్రహ్మనందం హాజరయ్యారు. వారు మాట్లాడుతూ ఇతర పార్టీల్లో ఉండే నాయకుడిలా కాకుండా ప్రజల్లో ఉంటూ వారికి కావలసిన సేవలందిస్తూ వారి సమస్యలపై బీజేపీ నాయకులు పోరాడాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న పథకాలను సేవా కార్యక్రమాలను ప్రజల ముందు ఉంచాలని కార్యకర్తలు నాయకులు అందరూ సమన్వయంతో సమిష్టి కృషి చేయడం వల్ల స్థానిక సంస్థల్లో బిజెపి విజయోత్సవ జెండాను ఎగరేయడం ఖాయమని కార్యకర్తల్లో ఎన్నికల ముందు ఓ కొత్త జోష్ ను నింపారు.నూతనంగా ఎన్నుకోబడ్డ మండల కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షులు శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ధనుంజయ్, నాయకులు జ్యోతి రెడ్డి, చంద్రకాంత్ ,ప్రభాకర్, స్వామి, కిరణ్, ప్రేమేందర్ రెడ్డి, మనోహర్ రెడ్డి, దేవన్న, శ్రీనివాస్, మహేందర్ యాదవ్, రవి బీజేవైఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కడెం కేజీబీవీలో ఖాళీ సీట్లకు విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలి

**కడెం,జూలై 23, సూర్య మేజర్ న్యూస్ :**

కడెం మండల కేంద్రంలోని కేజీబీవీ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం సిఈసి ఇంగ్లీష్ మీడియంలో 10 సీట్లు, ఎం పీ హెచ్ డబ్ల్యూ లో 5 సీట్లు ఖాళీగా ఉన్నాయని, వీటి కొరకు స్పాట్ అడ్మిషన్లు తీసుకుంటున్నట్లు పాఠశాల స్పెషల్ ఆఫీసర్ కె.విమల తెలిపారు .ఆసక్తిగల బాలికలు పదో తరగతి మెమో,టిసి బోనాఫైడ్ ,కుల ,ఆదాయ ధ్రువపత్రాలతో పాటు, ఆధార్ కార్డు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో కళాశాలకు రావాలన్నారు.ఇతర సమాచారం కోసం ప్రత్యేక అధికారి 9493548677 ఫోన్ నెంబర్లో సంప్రదించాలని సూచించారు.

## మృతురాలి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేత

**జన్నారం, జూలై 23, సూర్య మేజర్ న్యూస్ :**

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మండలంలోని మందపల్లి గ్రామానికి చెందిన మామిడిపల్లి కాంతా అనే మహిళ కుటుంబానికి మంగళవారం పిసిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పిసిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముడుగు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే ఫౌండేషన్ ఉద్దేశం అన్నారు. గత కొన్ని నెలలుగా అనేక రకాల నిరుపేదలకు ఆర్థిక సహకారంతోపాటు, బియ్యం పంపిణీతోపాటు అన్నదాన కార్యక్రమాలకు సహాయ పడడం జరిగిందన్నారు. వేసవిలో చలివేంద్రంతో పాటు ప్రతి మంగళవారం వారసంతలో మజ్జిగ పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మూల భాస్కర్ గౌడ్, రాగుల శంకర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బావను కొట్టి చంపిన బామ్మర్దులు

**తలమడుగు జులై 23 సూర్య మేజర్ న్యూస్:**

ఇద్దరు బామ్మర్దులు కలిసి బావను కొట్టి చంపిన ఘటన తలమడుగు మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం తలమడుగు మండలంలోని నడింపల్లి గ్రామానికి చెందిన మృతుడు పగ్గు (50) గత కొంతకాలంగా రుయ్యాడి గ్రామంలో నివసిస్తున్నారు. నడింపల్లి గ్రామానికి చెందిన ఆత్రం భీంరావ్, ఆత్రం రాములు గ్రామంలో దేవల్ల పండగ విషయంలో వారి బావ అయినటువంటి నైతం పగ్గు ఇంటికి బుధవారం ఉదయం రావడం జరిగింది. ముగ్గురు కలిసి ఇంటి నుంచి బయటకు వెళ్లి మద్యం సేవించి ఆ తరువాత పగ్గును చందాను అడగడం జరిగింది. దీనికి నిరాకరించడంతో అక్కడ మాట మాట పెరిగి వారి బావమరుదులు ఇద్దరు కొట్టుకుంటూ ఇంటి వద్దకు తీసుకువచ్చి మళ్ళీ అక్కడ కొట్టి మెయిన్ రోడ్డు పక్కన ఉన్న సైడ్ కాలువలో పడేసి కొట్టడంతో పగ్గు కి నుదుటిపై గాయాలు అవ్వడంతో అక్కడికక్కడే మరణించినట్లు మృతుడి కూతురు మాడవి భీంభాయ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఫణిందర్, ఎస్సై రాధిక లు పేర్కొన్నారు.

## రాయితీ యూరియా దుర్వినియోగం కాకుండా

# చర్యలు తీసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,జూలై 23, సూర్య మేజర్ న్యూస్ :**

రైతు సంక్షేమంలో భాగంగా వ్యవసాయ సాగుకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీ యూరియా పక్కదారి పట్టి దుర్వినియోగం కాకుండా టాస్క్ బృందాలు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా రాయితీ యూరియాను రైతులకు అందిస్తుందని, ఇదే అదనుగా నకిలీ యూరియాను తయారుచేసి విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నారని, దీనివల్ల రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ చర్యలు నివారించేందుకు మండల, డివిజన్, జిల్లాస్థాయి బృందాలను నియమించడం జరిగిందని తెలిపారు. మండల స్థాయి బృందంలో తహసిల్దార్, మండల వ్యవసాయ అధికారి, స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఉంటారని, డివిజన్ స్థాయి బృందంలో రాజస్వ మండల అధికారి, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, ఎ. సి. పి./ డి. ఎస్. పి. ఉంటారని, జిల్లా స్థాయి బృందంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ), జిల్లా వ్యవసాయ అధికారి, డి. సి.పి. ఉంటారని తెలిపారు. బృంద సభ్యులు తమ పరిధిలోని అనుమానిత తయారీ కేంద్రాలు, అనధికారక డి.ఈ.ఎఫ్. ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించాలని, తనిఖీల సమయంలో అనుమానిత యూరియా నిల్వలు లభించినట్లయితే స్వాధీన పరుచుకోవాలని, యూరియా నమూనా సేకరించి వేప నూనె పూత ఉండడంపై ల్యాబ్ పరీక్ష నిర్వహించాలని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించినట్లయితే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, బృంద సభ్యులు తాము తనిఖీ చేసిన నివేదికలు ప్రతివారం జిల్లా వ్యవసాయ అధికారికి తప్పనిసరిగా సమర్పించాలని తెలిపారు.



# భారీ వర్షం హెచ్చరిక

## - జిల్లా పోలీసు అధికారులకు, సిబ్బందికి ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఆదేశాలు

**నిర్మల్ జూలై 23, సూర్య మేజర్ న్యూస్.**

భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలోని ఉత్తర జిల్లాల్లో వాతావరణ శాఖ విడుదల చేసిన హెచ్చరికలను పరిగణనలోకి తీసుకొని, జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల అధికారులకు, సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసారు.ఈ నేపథ్యంలో జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది తక్షణమే అప్రమత్తంగా ఉండాలని, ప్రాథమికంగా వర్ష ప్రభావిత ప్రాంతాల్లో సామాజిక భద్రతను కాపాడేందుకు, ప్రాణనష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు.ప్రజల రక్షణకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలి. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలు, నీటి ప్రవాహం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా పెట్టాలని, అవసరమైతే చెరువులు, వాగులు, వంతెనల వద్ద ఎరుపు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.వర్షం వల్ల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చేయడం, ఆపదలో ఉన్నవారిని వెంటనే గుర్తించి సహాయ చర్యలు చేపట్టడం, రహదారులపై ట్రాఫిక్ నియంత్రణ, మరియు వాహనదారులకు సూచనలు ఇవ్వడం వంటి బాధ్యతలను విస్తృతంగా నిర్వహించాలని సూచించారు.అంతేగాక, అత్యవసర పరిస్థితుల్లో ప్రజల ఫిర్యాదులను స్వీకరించేందుకు అధికారులు,సిబ్బంది 24/7 అందుబాటులో ఉండాలన్నారు.వర్షాలు పెరిగే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని పోలీస్ విభాగాల మధ్య సమన్వయం పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎస్పీ స్పష్టం చేసారు.వ్యవసాయ పనుల్లోకి వెళ్ళే రైతులు గానీ, ఇతరులు గానీ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అవసరమైన పనులు ఉంటే మాత్రమే ప్రజలు బయటికి వెళ్ళాలి, అని సూచించారు.



## అతివలకు అందం గోరింటాకు

**మంచిర్యాల, జులై 23 సూర్య మేజర్ న్యూస్:**

శివ సాయి మల్టీ ప్రొడ్యూసర్ సొసైటీ డైరెక్టర్ కమల ఆషాడం మాసం సందర్భంగా శివ సాయి మల్టీ ప్రొడ్యూసర్ సొసైటీ మంచిర్యాల్




బ్రాంచ్‌లో బుధవారం ఎండి జామండ్ల మల్లారెడ్డి సూచనల తో డైరెక్టర్ కమల ఆధ్వర్యంలో గోరింటాకు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కమల మాట్లాడుతూ గోరింటాకు అతివలకు అందం అన్నారు. గౌరీ దేవికి ప్రతిరూపమని,ఆషాడ మాసంలో మహిళలు గోరింటాకు పెట్టుకోవడం ఒక సాంప్రదాయమని అన్నారు. దీని వెనుక ఆరోగ్యపరమైన, ఆధ్యాత్మిక కారణాలు ఉన్నాయని అన్నారు. గోరింటాకు పెట్టుకోవడం వల్ల గర్భాశయ సంబంధిత సమస్యలు తొలగిపోతాయని,స్త్రీల ఆరోగ్యం పెరుగుతుంది అన్నారు. ఆషాడ మాసంలో ఆడవాళ్లకు గోరింటాకు సాంప్రదాయ,సౌందర్య సాధనంగా కూడా ఉపయోగపడుతుంది అన్నారు. గోరింటాకు మహిళలు సౌందర్యానికి,ఆరోగ్యానికి పెట్టుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమం లో సొసైటీ బ్రాంచ్ మేనేజర్ లావణ్య, అకౌంటెంట్ మాచర్ల మౌనిక, సభ్యులు బండారు సరిత,బుర్ర రజిత,దొంత కనక లక్ష్మి, పెనుగొండ స్వాతి,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మీ జవాన్ ఆకాష్ కుటుంబానికి రూ.50 వేల ఆర్థిక సాయంఆడే గజేందర్

**నేరడిగొండ జులై 23 సూర్య మేజర్ న్యూస్:**

బజార్ హత్నూర్ మండలం వర్తమాన్నూరు గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ ఆకాష్ మరణించడంతో అంతక్రియలో పాల్గొన్న బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆడ గజేందర్ కుటుంబానికి తన వంతు సాయంగా 50 వేల రూపాయలను ఆర్థిక సాయం ప్రకటించారు. ఈరోజు ఆడె గజేందర్ టీం సభ్యులు ఆర్మీ జవాన్ ఆకాష్ గారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు 50 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆకాశ కుటుంబానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్చార్జ్ జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ పరంగా కూడా ఆదుకునేందుకు సహాయం చేస్తానని అన్నారు. ఆర్థిక సాయం అందజేసిన వారిలో బోథ్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సురేష్, గస్కంటి రవి, సద్దాం, మౌలానా, క్రాంతి, తీగల విలాష్,గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## పదవీ విరమణ కాబోతున్న సిడిపిఓ వనజకు అంగన్వాడి టీచర్ ల సన్మానం

**నేరడిగొండ జులై 23 సూర్య మేజర్ న్యూస్**




జూలై 30న అంగన్వాడి టీచర్లు 25 మంది సిడిపిఓ వనజ పదవీ విరమణ కాబోతున్న సందర్భంగా జిల్లా అంగన్వాడి టీచర్లు సిడిపిఓ వనజకు ఘనంగా శాలువా పూలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉద్యోగి పదవీ విరమణ పొందడం సహజమేనని అన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఆయాలు పాల్గొని ఘనంగా నిర్వహించారు.

## ప్రతి పాఠశాలలో గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా చూడాలి

### -జిల్లా విద్యాశాఖాధికారి - పి రామారావు

**నిర్మల్ జూలై 23, సూర్య మేజర్ న్యూస్.**

నారాయణ పాఠశాలలో మండల రిసోర్స్ పర్సన్లకు గ్రంథాలయ నిర్వహణపై నిర్వహించబడుచున్న ఒకరోజు అవగాహన కార్యక్రమాన్ని సందర్శించిన జిల్లా విద్యాశాఖాధికారి పి. రామారావు మాట్లాడుతూ పాఠశాలలో గ్రంథాలయాన్ని నిర్వహించవలసిన విధానం గురించి మరియు గ్రంథాలయ ఆవశ్యకతను గురించి వివరించడం జరిగింది. అంతేగాకుండా ప్రతి పాఠశాలలో గ్రంథాలయాన్ని నిర్దేశించిన సమయంలో సమర్థవంతంగా నిర్వహించాలని మరియు గ్రంథాలయ నిర్వహణ కమిటీ బాధ్యతాయుతంగా పనిచేసేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారితో పాటు సెక్టోరియల్ అధికారులు వి. నర్సయ్య, లింబాద్రి,, రిసోర్స్ పర్సన్లు గోపాల్, ఎల్లెన్న హాజరు అయ్యారు.

## విద్య సంస్థల బంద్ విజయవంతం

### .ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

### .విద్యా శాఖ మంత్రిని వెంటనే నియమించాలి

### .నిర్మల్ జిలా కేంద్రంలో విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలి

**దస్తురాబాద్, జులై 23 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్ జయప్రదం జరిగిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కో కన్వీనర్ మేడపట్ల నితిన్ తెలిపారు. అనంతరం మాట్లాడుతూ విద్యరంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యి రెండు సంవత్సరాల అవుతున్నప్పటికీ విద్యాశాఖ మంత్రి నియమించకపోవడం చాలా సిగ్గుచేటు అని




అన్నారు. ప్రైవేటు,కార్పొరేట్ పాఠశాలలో ఫీజులను తగ్గించాలని,రాష్ట్ర ప్రభుత్వం ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలుకు తీసుకురావాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వ విద్యాసంస్థల నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని,ఖాళీగా ఉన్న టీచింగ్,నాన్ టీచింగ్,ఎంఈఓ,డిఈఓ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని,ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వమే స్కూల్ వ్యాన్ సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించకపోతే భవిష్యత్తులో వామ పక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని తెలిపారు. విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేసిన ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల జూనియర్ డిగ్రీ యాజమాన్యాలకు,విద్యార్థులకు తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## త్వరలో సిర్పూర్ అసెంబ్లీకి కెటిఆర్

### - కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ లోకి భారీ చేరికలు- సిర్పూర్‌లో స్థానిక ఎన్నికలు లక్ష్యంగా ఆరెఎస్పి అడుగులు

### - గులాబీ గూటికి కాంగ్రెస్ పార్టీ కీలక నేతలు

**కాగజ్నగర్ టౌన్ సూర్య మేజర్ న్యూస్**

హైదరాబాద్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ లో బుధవారం సిర్పూర్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నేతలు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ సమక్షంలో భారీ సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ టిపిసిసి మెంబర్, మాజీ సింగిల్ విండో చైర్మెన్ అర్షద్ హుస్సేన్, మాజీ కౌటాల ఎంపిపి బుసార్కర్ విశ్వనాథ్,మాజీ సర్పంచ్ లు,మాజీ ఎంపిటిసిలు వందలాది మందితో కలిసి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, నియోజకవర్గం నుండి ఈ చేరికలు ప్రాధాన్యం సంతర్చుకున్నాయి. నియోజకవర్గనాయకులతో



మాట్లాడిన వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ స్థానికసంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేయాలని, కాంగ్రెస్‌పార్టీ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని తెలిపారు. త్వరలోనే ప్రవీణ్ కుమార్ గారి ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా సిర్పూర్ నియోజకవర్గం వస్తానని, బహిరంగసభ నిర్వహించుకుందామని తెలిపారు. డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సిర్పూర్ నియోజకవర్గం అభివృద్ధి కేవలం బిఆర్ఎస్ తోనే సాధ్యమన్నారు. స్థానిక సంస్థల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలిచి,కాంగ్రెస్ మోసాల నుండి మన తెలంగాణ ప్యజలను మనమే కాపాడు కోవాలని పిలుపునిచ్చారు. రైతులు, మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగులకు న్యాయం జరగాలంటే బిఆర్ఎస్ గెలవాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ లెండుగురె శ్యాంరావు,నక్క మనోహర్,నవీన్, మండల కన్వీనర్లు ముస్తాఫిజ్, షాకిర్,బండు పటేల్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు గ్రౌండింగ్ చేయాలి

### -ఎంపీడీఓ కె. సరోజ

**లక్షెట్టిపేట, జూలై 23, సూర్య మేజర్ న్యూస్:**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రొసీడింగ్ పొందిన లబ్ధిదారులు ఇంటి నిర్మాణాల గ్రౌండింగ్ ఈనెల 31 లోగ స్టార్ట్ చేయాలని ఎంపీడీఓ కె. సరోజ సూచించారు. మండలం లోని డౌడేపల్లి, చందారం గ్రామాల్లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను బుధవారం ఆమె పరిశీలించారు. నిర్మాణం ప్రారంభించని లబ్ధిదారుల జాబిత తయారు చేసి ఇందిరమ్మ కమిటి ధ్రువీకరణ తో ఎంపీడీఓ ఆఫీస్ లో అందజేయాలనీ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. డౌడేపల్లి లో 30 ఇండ్లు



మంజూరు కాగ 23 ఇండ్లు, చందారం 34 ఇండ్లు మంజూరు కాగా 24 ఇండ్లు నిర్మాణాలు ప్రారంభించారని కార్యదర్శులు ఎంపీడీఓ కు తెలిపారు. నిర్మాణం ప్రారంభించని లబ్ధిదారుల పేర్లు రిజెక్ట్ అవుతాయిని, అర్హులైన మరో లబ్ధిదారులకు మంజూరు చేస్తామన్నారు. డౌడేపల్లి అంగన్వాడీ సెంటర్ వన్ ను సందర్శించి అంగన్వాడీ టీచర్ సెంటర్ లో లేకపోగా హాజరు రిజిస్టర్ ఇంటికి తెప్పించుకొని సంతకం చెసినట్లు తెలుసుకొని లక్షెట్టిపేట సిడిపిఓ కి ఎంపిడిఓ సమాచారం ఇవ్వగా... గైర్హాజర్ అవడంతో పాటు రిజిస్టర్ ను ఇంటికి తెప్పించుకొని సంతకం చేసుకున్నందుకు గాను వివరాలు తెలుసుకుని తనకు మెమో జారీ చేయనున్నట్లు సిడిపిఓ ఫోన్ కాల్ లో పేర్కొన్నారు. డౌడేపల్లి హెల్త్ సబ్ సెంటర్ సందర్శించి మెడిసిన్ స్టాక్ ఎక్స్ పైర్ కాకుండ చూసుకోవాలన్నారు. ఆమె వెంట పంచాయతీ కార్యదర్శులు కొత్త సుజాత, సిహెచ్ శ్రీలత, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ అక్షయ, హెల్త్ అసిస్టెంట్ గఫుర్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.

### జిల్లా రాజ్ గోండ్ సేవ సమితి అధ్యక్షులు పంద్రం శంకర్

**నేరడిగొండ జూలై 23 సూర్య మేజర్ న్యూస్:**

జూలై 27 న జరిగే రాష్ట్ర రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా రాజ్ గోండ్ సేవా సమితి అధ్యక్షులు పంద్రం శంకర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోథ్ మండలంలోని బాబెరా దేవనపల్లి, ఇంకర్ పల్లి, నక్కలవాడ గ్రామాలలో సర్మేడి లతో సమావేశం నిర్వహించి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాట్నాపూర్ సర్మేడి ఆడేం భీం రావ్, బాబేర సర్మేడి మడావి గంగారం, కనుక అమృతరావ్, కడప రమేష్,ఆత్రం సుదర్శన్, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

